క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన ఐటీసీ చీఫ్ డిపో మేనేజర్



జిల్లా కలెక్టర్ గౌతమికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: గుంతకల్లు ఐటీసీ చీఫ్ డిపో మేనేజర్ నవీన్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్ గౌతమిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఐటీసీ లైజనింగ్ ఆఫీసర్ నజీర్ బాషాతో కలిసి కలెక్టర్ గౌతమిని కలిసిన చీఫ్ డిపో మేనేజర్ నవీన్ కుమార్ ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్కనదొడ్డి గ్రామ సమీపంలో ఐటీసీ ఏర్పాటు చేసే సమయంలో భూసేకరణ కోసం అప్పటి అనంతపురం ఆర్డీఓగా పనిచేసిన గౌతమి ఎంతో సహాయ సహకారాలను అందజేశారన్నారు. తిరిగి ఆమె కలెక్టర్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు.

ధ్రువీకరణ పత్రాల మంజూరుపై శిక్షణ

గార్లదిన్నె: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు అందించిన వివిధ ధ్రువీకరణ పత్రాలపై బుధవారం అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ శిక్షణ పొందారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఉషారాణి ఆన్‌లైన్‌లో కులం, ఆదాయం, ఫ్యామిలీ మెంబర్, నివాస ధ్రువీకరణ పత్రాలు ఎలా మంజూరు చేయాలో అసిస్టెంట్ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఆయన రెవెన్యూ రికార్డులు పరిశీలించారు.

పార్కులు శుభ్రం చేయించండి



ఓపెన్ జిమ్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ శేషన్న

గుంతకల్లుటౌన్: మున్సిపాలిటీ పార్కులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, ఓపెన్ జిమ్‌లను సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న సిబ్బందిని ఆదేశించారు. బుధవారం పట్టణంలోని రాజేంద్రనగర్‌లోని శ్రీవెంకటేశ్వర, కరణం మల్లీశ్వరి మహిళా పార్కులను కమిషనర్ పరిశీలించారు. పార్కుల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అంతకుముందు ఆయన 14వ వార్డులో పారిశుధ్యాన్ని పరిశీలించారు. మున్సిపల్ డీఈ హేమచంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచండి

యల్లనూరు: ఉపాధి కూలీల హాజరు సంఖ్య పెంచాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కొండన్న తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఉపాధి ప్రగతి లక్ష్యాలు పెంచాలన్నారు. అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ షబ్బీర్‌బాషా, ఈసీ బబ్లు, సాంకేతిక సిబ్బంది, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

ఒకరికి తీవ్ర గాయాలు



గాయపడిన అభి

గుత్తి: కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి సమీపంలో బుధవారం ఆటో బోల్తా పడిన ఘటనలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు.. పామిడికి చెందిన అభి తన తల్లిదండ్రులతో కలిసి ఆటోలో జొన్నగిరికి వెళ్లాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి ఆటోలో పామిడికి బయలు దేరారు. మార్గం మధ్యలోని జొన్నగిరి సమీపంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో అభి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పారిశుధ్య పనుల పర్యవేక్షణ



భూమి పూజ చేస్తున్న చైర్‌పర్సన్ వన్నూర్‌బీ

గుత్తి: గుత్తి, గుత్తి ఆర్‌ఎస్‌లో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, మున్సిపల్ అధికారులు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా తదితరులు పనులను పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా 16వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి బుధవారం కొత్త బోరు వేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు వరలక్ష్మి, పద్మలత, కౌన్సిలర్ నరేష్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

● ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



సంక్షేమ లబ్ధిని మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

తాడిపత్రి టౌన్: కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా సీఎం జగనన్న పాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 31వ వార్డు శ్రీనివాసపురంలో బుధవారం ఉదయం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. స్థానిక సీబీరోడ్డులోని శ్రీకృష్ణదేవరాయ విగ్రహం వద్ద ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు స్వాగతం పలికారు. అనంతరం యువనేత, ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, వార్డు నాయకులు పేరం ప్రతాపరెడ్డి, పేరం ఆదినారాయణరెడ్డి, పేరం సుదర్శన్‌రెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఈ ప్రభుత్వం ద్వారా నాలుగేళ్లలో ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని వివరించారు. అనంతరం వార్డుల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులను ఎమ్మెల్యే ఆదేశించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా జరగని విధంగా అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన కొనసాగిస్తున్న సీఎం జగనన్నకు అండగా నిలవాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. కౌన్సిలర్లు రంగనాథరెడ్డి, చిన్ననాగిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జాన్సన్, నాయకులు కందిగోపుల మురళీ ప్రసాద్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, నాగార్జునరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, అన్వర్, రామకృష్ణ, నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
– ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లు రూరల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బుధవారం చింతలాంపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల క్షేమ సమాచారాలు, సమస్యలు అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రభుత్వం నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధిని చేకూర్చిన విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రూ. 5 కోట్లతో గ్రామానికి బీటీరోడ్డును నిర్మించామని తెలియజేశారు. అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలిచి వచ్చే ఎన్నికల్లో మీ చల్లని దీవెనలు అందజేయాలని కోరారు. అక్కడక్కడా మిగిలి ఉన్న సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఏదైనా కారణాల వల్ల సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంపీడీఓ జాషువా, ఎంపీపీ బీవీ మాధవి, సర్పంచ్ పద్మావతి, ఉప సర్పంచ్ పుష్పావతి, సింగిల్ విండో ప్రెసిడెంట్ సుంకిరెడ్డి, మండల కన్వీనర్ మోహన్‌రావు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పాండు రంగారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు సిపాయిబాషా, నాయకులు బొజ్జన్న, లోకనాథ్, మాజీ ఎంపీటీసీ పెద్ద మల్లేష్, వై.జయరాముడు, మార్కెట్ యార్డు కమిటీ సభ్యుడు ఓబులేసు, సచివాలయ కన్వీనర్ రవికుమార్, మల్లికార్జున, వన్నూర్ స్వామి, కొంగనపల్లి ఎంపీటీసీ హరి తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరులో ఇఫ్తార్ విందు



ముస్లిలకు ఖర్జూరాలు అందిస్తున్న తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



ఇఫ్తార్‌విందులో పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి

యల్లనూరు: ముస్లింలకు వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్ల నాగేశ్వరరెడ్డి, రామాంజనేయులు మండల కేంద్రంలోని పాతపేట, అచ్చుకట్ల మసీదుల్లో బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, యల్లనూరు జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. దర్గాకు చేరుకున్న ఎమ్మెల్యే ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. ఉపవాసం ఉన్న ముస్లింలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఇఫార్త్ విందు వడ్డించారు. అచ్చుకట్ల వీధి మసీదులో జరిగిన కార్యక్రమానికి జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బయ్య, సూరి, సొసైటి అధ్యక్షులు కిరణ్, సచివాలయ మండల కన్వీనరు ప్రభాకర్‌రెడ్డి, కన్వీనర్లు పెద్దిరెడ్డి, జాఫర్, నాయకులు హరిశ్చంద్రారెడ్డి, జయరామిరెడ్డి, రాజకుళ్లాయిరెడ్డి, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకముందు తాడిపత్రి ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బయ్య, కిరణ్, హెచ్‌పీ గ్యాస్ శేఖర్‌తో పాటు పలువురు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి యోగక్షేమాలను తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీని బలోపేతం చేయాలని కార్యకర్తలు, నాయకులకు ఆయన పిలుపునిచ్చారు.

యాడికి: మండల కేంద్రంలోని లక్ష్మీప్రియ థియేటర్‌లో బుధవారం ముస్లింకు వైఎస్సార్‌సీపీ నేత బాలా చైతన్య ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బాలా రమేష్ బాబు ముస్లింలకు భోజనం వడ్డించారు. జామియా మసీతు ముతవల్లి ఫకృద్దీన్, వైస్ ముతవల్లి మహమ్మద్ రఫి, సులేమాన్, రహంతుల్లా, హాజీవలి, ఖాదర్ వలి పాల్గొన్నారు.

పశు సంరక్షణలో మెలకువలు అవసరం



పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న శాస్త్రవేత్తలు, డాక్టర్లు

బుక్కరాయసముద్రం: పశువుల పెంపకంలో మెలకువలు పాటించాలని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి రైతులకు సూచించారు. బుధవారం సోదనపల్లిలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ రైతులకు పాడి పరిశ్రమతో అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. వేసవిలో పశువుల సంరక్షణపై జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రధానంగా తరచూ నీటిని అందించాలన్నారు. గొర్రెలు, మేకల్లో నట్టల నివారణ కోసం డీ వార్మింగ్ మందును వేయించు కోవాలన్నారు. పాతర గడ్డి తయారీ, దాని ప్రాముఖ్యతపై డాక్టర్ మాధవి వివరించారు. రాయితీ ద్వారా పశువుల దాణా ఇస్తున్నామని తెలిపారు. పశువుల్లో సంభవించే వ్యాధులు, వాటి నివారణ మార్గాలపై అవగాహన కల్పించారు. అనంతరం పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ రవి కిశోర్‌రెడ్డి, డాక్టర్ మాధవి, నవీన్ కుమార్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగం ఎంతో విశిష్టమైనది



ఎగ్జిబిషన్‌లో వివరాలు తెలుసుకుంటున్న శాస్త్రవేత్తలు

బుక్కరాయసముద్రం: అన్ని రంగాల్లో కెల్లా వ్యవసాయ రంగం ఎంతో విశిష్టమైనదని మహానంది వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ కేఎస్ నాయక్, పుట్టపర్తి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ రామసుబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం వడియంపేటలో మహానంది వ్యవసాయ కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు గ్రామీణ వ్యవస్థాపక అభివృద్ధి యోజన కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కేఎస్ నాయక్, డాక్టర్ రామసుబ్బయ్య మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నల కష్ట సుఖాలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. రైతులకు ఆధునిక పరిజ్ఞానం అందించాలన్నారు. అధిక దిగుబడులు సాధించడానికి పంటల సకాలంలో సాగు చేసే పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ఎగ్జిబిషన్ నిర్వహించారు. మహానంది కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటేష్ బాబు, రెడ్డిపల్లి వ్యయసాయ పరిశోధనా కేంద్రం విస్తరణా శాస్త్రవేత్త డాక్టర్ రవికిశోర్, వైఎస్సార్ సీపీ నాయకులు అనంత వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ రామగోపాల్, సర్పంచ్ నాగార్జున, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమం



మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం



యాడికి రాఘవేంద్ర కాలనీలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

యాడికి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీటీసీలు నాగరాజు, రామ్మోహన్ అన్నారు. బుధవారం ఉదయం రాఘవేంద్ర కాలనీలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. నాలుగేళ్ల పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరించారు. గృహ యజమాని ఆమోదంతో ప్రతి ఇంటి వద్ద స్టిక్కర్లు అతికించారు. సచివాలయం-2 కన్వీనర్ నాగేశ్వరమ్మ, వార్డు సభ్యుడు పరమేశ్వర రెడ్డి, నాయకులు రాజారెడ్డి, బాలిరెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

పామిడి: కండ్లపల్లి గ్రామంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్‌సీపీ నేత నెల్లి హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఇంటి యజమానుల అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కను అతికించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్లాసుల పంపిణీ



గ్లాసులు పంపిణీ చేసిన దృశ్యం

శింగనమల: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న రాగిజావ తాగడానికి గ్లాసులు సరఫరా చేసిందని, వాటిని పంపిణీ చేసినట్లు ఎంఈఓ నరసింహరాజు తెలిపారు. మండలంలోని 3,518 మంది విద్యార్థులకు వచ్చిన గ్లాసులను బుధవారం పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఎంఈఓ మాట్లాడుతూ రాగిజావ తాగడానికి ప్రభుత్వం గ్లాసులు అందజేసిందని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెచ్‌ఎంలు సుజాతమ్మ, ఆనంద్, ఉపాధ్యాయులు సాయినాథరెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

నిమ్మ తోటకు నిప్పు

పెద్దవడుగూరు: క్రిష్టిపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత నిమ్మతోటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. వివరాల మేరకు బాధిత రైతు మల్లేశ్వరరెడ్డి ఇంటికి దగ్గరలోనే నిమ్మతోట ఉంది. సాయంత్రం సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నిమ్మతోటకు గట్టుకు నిప్పుపెట్టారు. దట్టమైన పొగలు వ్యాపించటంతో స్థానికులు గమనించి మంటలు అదుపు చేయడానికి ప్రయత్నించారు. గట్టుకు సమీపంలోని సుమారు 20 నిమ్మచెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో షబ్ ఏ లైలతుల్ ఖద్ర్



సందేశం ఇస్తున్న సయ్యద్ అహ్మద్ పీర్ ఖాద్రీ

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని చెరువు కట్టపై వెలసిన ఫాతిమా మసీదులో బుధవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో షబ్-ఏ లైలతుల్ ఖద్ర్ (సతామీ) వేడుకలు నిర్వహించారు. మంగళవారం రాత్రి ప్రారంభమైన వేడుకలు బుధవారం తెల్లవారుజాము వరకు సాగాయి. మసీదులో ప్రత్యేక నమాజ్ అనంతరం మతపెద్దలు సయ్యద్ అహ్మద్ పీర్‌ఖాద్రీ పండగ విశిష్టతను తెలియజేశారు. ఈ పండుగ రోజున ఖురాన్ అవతరించబడిందని, ఈ ఒక్కరాత్రి వెయ్యి నెలల కంటే శ్రేష్టమైనదన్నారు. ఈ రోజు దైవ చింతనతో గడిపే వారికి పుణ్యం లభిస్తుందని వివరించారు. మసీదు స్థాపకుడు ఇక్బాల్ సాబ్, మహమ్మద్ అలీ, ముతవల్లి జాఫర్ షరీఫ్, జిలానీ రబ్బానీ, డిజిటల్ సాహెబ్, మహబూబ్ బాషా, శర్మాస్ వలి, షాషావలి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు తోపుడు బండ్ల అందజేత



మహిళలకు తోపుడు బండ్లు అందిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

తాడిపత్రి టౌన్: స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయంలో బుధవారం పట్టణానికి చెందిన ముగ్గురు పేద మహిళలకు రూ.40 వేలు విలువ చేసే తోపుడు బండ్లను రోటరీ క్లబ్ సభ్యులు పంపిణీ చేశారు. రోటరీక్లబ్ వ్యవస్థాపకుడు పాల్ హారిష్ జయంతిని పురస్కరించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ముగ్గురు పేద మహిళలకు తోపుడు బండ్లు వితరణ చేసినట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు షాకీర్, కిశోర్ తెలిపారు. కార్యక్రమంలో ఇంటరాక్ట్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమర్ షాద్, రోషన్, సభ్యులు సంజన్న, బాలసుబ్రహ్మణ్యం, పెద్దమద్దిలేటయ్య, రామసుబ్బారెడ్డి, ప్రతాపరెడ్డి, సత్య ప్రసాద్‌రెడ్డి, అనిల్, రమేష్, రఫీ, శివ, తదితరులు పాల్గొన్నారు.


ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోండి

గుంతకల్లుటౌన్: ఏబీవీపీ ఆధ్వర్యంలో శస్త్ర జూనియర్ కళాశాలలో టెన్త్ విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నికల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఏబీవీపీ పట్టణ కార్యదర్శి శివరాజ్ కోరారు. బుధవారం కళాశాలలో తరగతులను ప్రారంభించారు. మే 9వ తేదీ వరకు తరగతులు ఉంటాయన్నారు. ఏబీవీపీ ఉపాధ్యక్షుడు వంశీ, సోషల్ మీడియా కన్వీనర్ రాహుల్, అధ్యాపకుడు డాక్టర్ నాగశయన, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ విశ్వనాథ్, వీహెచ్‌పీ నేతలు ప్రతాప్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డుపై తిరిగే అవకాశం కల్పించండి

పెద్దపప్పూరు: మండల కేంద్రంలోని మసీదు సందులో సీసీరోడ్డుపై తిరిగేందుకు అవకాశం కల్పించాలని సీపీఐ నాయకులు, గ్రామస్తులు ఎంపీడీఓను కోరారు. వారు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని మసీదు సందులో అధికారులు సీసీరోడ్డు నిర్మించారని, అయితే స్థానికంగా ఉంటున్న రామచంద్ర అనే వ్యక్తి రోడ్డుపై తిరగకుండా అడ్డుకుంటున్నాడన్నారు. సీపీఐ మండల కార్యదర్శి పురుషోత్తం, గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

తాడిపత్రి టౌన్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం గ్యాస్ స్టవ్, అగ్ని, ప్రమాదాల నివారణపై అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రామచంద్రా లాడ్జి సమీపంలోని ప్రయివేటు ఆస్పత్రిలోని రోగులకు గ్యాస్ సిలిండర్ ప్రమాదాలపై మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆఫీసర్ మోహన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎస్‌ఆర్‌ఐటీలో ఇఫ్తార్ విందు

శింగనమల: నియోజకవర్గంలోని ముస్లింలకు రంజాన్‌ను పురస్కరించుకుని ఎస్‌ఆర్‌ఐటీ కళాశాలలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరూ హాజరుకావాలని కోరారు.

మట్కా బీటర్ల అరెస్ట్

యాడికి: మండల కేంద్రంలో మట్కా రాస్తున్న పుష్పరాజ్, నరసింహయ్యను బుధవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. వీరిద్దరూ నంద్యాల జిల్లా బనగానపల్లె మండలానికి చెందిన మరో వ్యక్తికి మట్కా చీటీలు అందిస్తుండటంతో అతడిపై కూడా కేసు నమోదు చేశామన్నారు. నిందితుల నుంచి రూ. 29,500 నగదు, మట్కాచీటీలు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

రైతు రుణాలు మాఫీ చేయాలి

పెద్దవడుగూరు: రాష్ట్రంలో బ్యాంకులు, కార్పొరేషన్ల ద్వారా తీసుకొన్న రైతు రుణాలను ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి వెంకట్రాముడుయాదవ్, సీనియర్ నాయకులు నారాయణ, సూర్యనారాయణరెడ్డి కోరారు. రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం స్థానిక యూనియన్ బ్యాంకు వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో పంటలు పండ రైతులు తీవ్ర నష్టాలపాలయ్యారు. అనంతరం బ్యాంకు మేనేజర్ అమరేశ్వర్‌రెడ్డికి వినతిపత్రంఅందజేశారు. నాయకులు సుధాకర్‌రెడ్డి, ముత్యాల్‌రెడ్డి, నారాయణస్వామి, ఆదినారాయణ పాల్గొన్నారు.

పొజిషన్ సర్టిఫికెట్ దరఖాస్తులపై విచారణ

యల్లనూరు: బుక్కాపురం 8, కూచివారిపల్లి 4, తిమ్మంపల్లి నలుగురు పొజిషన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై బుధవారం క్షేత్రస్థాయిలో తహసీల్దార్ రమాదేవి విచారణ చేశారు. అనంతరం కూచివారిపల్లి, బుక్కాపురం గ్రామాల్లోని చౌకడిపోలను తనిఖీ చేశారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సుప్రజ, ఆర్ఐ హరిప్రసాద్, వీఆర్వోలు పాల్గొన్నారు.

రోజుకు 40 ఆధార్‌కార్డులు తీయండి

యల్లనూరు: సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాల్లో రోజుకు 40 కార్డులు తీయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కొండన్న తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న జిల్లా అధికారులకు కమిషనర్ వద్ద సమావేశం ఉంటుందని అవసరమైన గ్రామస్థాయి, సచివాలయాల పరిధిలోని నివేదికలను తయారు చేసి ఇవ్వాలన్నారు. క్రమం తప్పకుండా సచివాలయాలకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డి విజయశేఖర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మొబైల్ ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

గార్లదిన్నె : గ్రామ సచివాలయాల్లో నిర్వహించే మొబైల్ ఆధార్ సేవలు సద్విని యోగం చేసుకోవాలని ఎంపీడీఓ విజయ భాస్కర్ ప్రజలకు సూచించారు. బుధవారం యర్రగుంట్ల, కల్లూరు-2 గ్రామ సచివాలయాల్లో మొబైల్ ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఆధార్‌కార్డు అప్‌డేట్ చేసుకోనివారు, విద్యార్థులు బయోమెట్రిక్ అప్‌డేట్ వంటి సేవలు ఉచితంగా పొందవచ్చన్నారు. అలాగే మొబైల్ నంబర్‌ను ఆధార్‌తో అనుసంధానం చేయడం వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి



మృతుడు ఇమామ్ హుసేన్

శింగనమల: గోవిందరాయునిపేటకు చెందిన ఉపాధి హామీ కూలీ బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. వివరాలు.. గ్రామానికి చెందిన ఇమామ్ హుసేన్ (50) రోజూ లాగే ఉపాధి హామీ పనికి వెళ్లాడు. ఉదయం 11 గంటల సమయంలో ఛాతీలో నొప్పిగా ఉండటంతో తోటికూలీలు శింగనమల సీహెచ్‌సీకి తీసుకెళ్లారు. పరిశీలించిన వైద్యులు మాత్రలు ఇచ్చి పంపారు. నొప్పి ఉందని 1.30 గంటల సమయంలో మళ్లీ సీహెచ్‌సీకి వచ్చాడు. పరిస్థితి విషమించడంతో అక్కడే మృతి చెందాడు. ఎంపీడీఓ నిర్మలాకుమారి, ఉపాధి హామీ సిబ్బంది వెళ్లి ఇమామ్ హుసేన్ మృతదేహాన్ని పరిశీలించారు. వైద్యుల ద్వారా వివరాలు సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.